# పల్లెలు పచ్చదనం-పరిశుభ్రతతో పరిఢవిల్లిననాడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలుగుతాము



కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 7 వాయిస్ టుడే: పల్లెలు పచ్చదనం-పరిశుభ్రతతో పరిఢవిల్లిననాడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలుగుతామని, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. నేటి నుండి ఈ నెల 14 వరకు చేపడుతున్న స్పెషల్ శానిటైజేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా దోమకొండ మండల కేంద్రంలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార చేతబట్టి పరిసరాలను శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. దగ్గరుండి మురుగు కాలువలను శుభ్రం చేయించారు. ఈ బీసందర్భంగా మాట్లాడుతూ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి పల్లెలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. గ్రామం మాది అనే భావనతో రోడ్ల వెంట వెంట చెత్త వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, ఇరువైపులా నీడనిచ్చే, అందమైన పూల మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో అనర్థాలు సంభవిస్తాయన వాటి వాడకాన్ని పూర్తిగా నిరోధించాలని అవగాహన కలిగించారు.మన సృజనాత్మకతకు పదను పెట్టి నిరుపయోగమైన ప్లాస్టిక్ బాటిల్స్, తదితర వాటితో ఆకర్షనీయంగా అలంకరణ వస్తువులు, తయారు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా బాలికల టాయిలెట్స్ బయటికేస్ కనబడకుండా ప్రహరి గోడ నిర్మించాలని ఉపాధ్యాయులు, గ్రామస్థులు కోరగా తక్షణ పరిష్కార నిమిత్తం గ్రీన్ షెడ్ నెట్ ఏర్పాటు చేయించగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టిన పెట్టి మురుగు కాలువలు శుభ్రం , తడి , పొడి చెత్తను వేరుగా సేకరించి రీసైక్లింగ్ చేయడం, .ప్రాథమిక అవసరాలైన త్రాగునీరు సమస్య రాకుండా పైపుల లీకేజీలను సరి చేసుకుంటూ క్రమం తప్పకుండా త్రాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని, మాసంలో మూడు సార్లు మంచినీరు వనరులను క్లోరినేషన్ చేయాలని, . ఫ్లో కంట్రోల్ వాల్ ఉండేలా, మోటార్ల ద్వారా అక్రమంగా నీటిని పొందడం అరికట్టాలని అధికారులకు సూచించారు. పల్లె ప్రగతి లో భాగంగా పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, కంపోజ్ షెడ్డుల నిర్వహణపై కూడా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు. ఆదాయ వరులను సమకూర్చుకునేందుకు ఫిబ్రవరి 28 లోపు ఆస్తి పన్నులు వసూలు చేసే దిశగా కృషి చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తిరుమల గౌడ్, ఎంపిపి శారద, డిపిఓ శ్రీనివాస్, డివిజనల్ పంచాయతీ అధికారి యంంపిడిఓ చిన్న రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మర్యాదపూర్వకంగా బల్మూరి వెంకట్‌ని కలిసిన సోషల్ వర్కర్స్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎమ్మెల్సీ గా పదవి చేపట్టిన బల్మూరి వేంకట్ ను అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సోషల్ వర్కర్ ,ఆర్ ఆర్ బిల్డర్స్ అధినేత శ్రీనివాస్, రాజేష్, అడ్వకేట్ అరవింద్, డాక్టర్ సుశీల్ తదితరులు ఉన్నారు.



ఏడపల్లి మండలములోని సర్పంచ్ లు గ్రామ సేవలో భాగంగా దిగ్విజయవంతంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజిత ఎల్లయ్య యాదవ్ ZP వైస్ చైర్మన్ ఆధ్వర్యం లో సర్పంచ్ లను ఘనంగా సన్మానించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మోతిసింగ్ MRO, గోపాలకృష్ణ సుభాష్ చంద్ర మరియు MPTC లు & సొసైటీ ఛైర్మెన్‌లు గ్రామ పెద్దలు , నాయకులు , పత్రిక సోదరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో బీఆర్ఎస్ బహిరంగ సభకు లైన్ క్లియర్.. అనుమతినిచ్చిన ఎస్పీ



నల్లగొండ:-ఈనెల 13వ తేదీన నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ సభకు జిల్లా ఎస్పీ చందనా దీప్తి అనుమతినిచ్చారు. కాగా, కృష్ణా ప్రాజెక్టలను కేఆర్ఎంబీకి అప్పగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అందులో భాగాంగా సభకు అనుమతి కోరుతూ బుధవారం జిల్లా ఎస్పీ చందన దీప్తిని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, నల్లగొండ మాజీ శాసనసభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి, సభ సమన్వయకర్త రవీంద్ర సింగ్, మాజీ మున్సిపల్ చైర్మన్, మందడి సైదిరెడ్డి రెడ్డి, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ కార్యదర్శి సందినేని జనార్దన్ రావు, మెరుగు గోపి, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు ఎస్పీని కలిశారు.

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ భాజపా ఎమ్మెల్యేలు



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 7: నిర్మల్ జిల్లా నాయకులు మంగళవారం సాయంత్రం కేంద్ర రక్షణ శాఖ మంత్రి సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకుడు రాజ్ నాథ్ సింగ్ నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు. ఈ సందర్భంగా పలు విషయాలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కలిసిన వారిలో నిర్మల్ శాసన సభ్యుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి సిర్పూర్ శాసన సభ్యుడు డా. పాల్వాయి హరీష్ బాబు అదిలాబాద్ శాసన సభ్యుడు పాయల్ శంకర్ ఆర్మూర్ శాసన సభ్యుడు పైడి రాకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ కు ఘన సత్కారం

నిజామాబాదు ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారు కెమిస్ట్రీ%డ% డ్రగిస్ట్ బిల్డింగ్ ఎల్లమ్మ గుట్టలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ని ఘనంగా సన్మానించించడం జరిగింది అనంతరం నూతన క్యాలెండర్, డైరీ లను వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రాథమిక చికిత్స చేస్తూ ప్రజలు కాపాడే వైద్యులు దేవునితో సమానం అని ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందించే పి ఎం పి లను కొనియాడారు ఎల్లవేళలా వారికీ అండగా ఉంటానని అలాగే అసోసియేషన్ భవన నిర్మాణానికి 2 లక్షల ఆర్థిక సహాయం కూడా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో వ్యవస్థాపక అధ్యక్షులు పుల్గం మోహన్, ప్రధాన కార్యదర్శి %ఎ%. శ్రీనివాస్, కోశాధికారి %ం% పోషాద్రి మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, భాస్కర్ శివునూరి,బట్టికిరి ఆనంద్, చింతకాయల రాజేందర్, గట్ల గంగాధర్, రామడుగు భగత్, మరియు తదితరులు పాల్గొన్నారు



## మారుమూల గిరిజన గ్రామంలో హెల్త్ క్యాంప్

అశ్వాపురం, ఫిబ్రవరి 7: (వాయిస్ టుడే) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొందిగూడెం కొత్తూరు గ్రామపంచాయతీ జి కొత్తూరు గ్రామంలో బుధవారం మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంటి లార్వాలు, రఫీడ్ ఫీవర్, ఇంటింటా సర్వే లు నిర్వహించి నీటి నిల్వ ఉన్న చోట టెమోపాస్ చల్లించి, గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. త్రాగు నీటిని కాచి చల్లార్చిన నీటిని తాగాలి అని డాక్టర్ సంకీర్తన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ. కొమరం చిట్టీమ్మ , పిహెచ్ఎన్ పుష్పావతి, సూపర్ వైజర్స్ ఝాన్సీ లక్ష్మి ,ఏఎన్ఎమ్ లు ప్రమీల, రాజ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ లు రాజేష్, కిరణ్ కుమార్,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి టెర్మినల్ ప్రారంభానికి మోడీని ఆహ్వానిస్తాం



చర్లపల్లి టెర్మినల్ ప్రారంభానికి మోడీ ని ఆహ్వానిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను కిషన్ రెడ్డి పరిశీలించారు. 715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం కృషి చేస్తుంన్నారు. గతేడాది ఈ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. మొత్తం మూడు దశల్లో పనులు.. మొదటి దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ప్లాట్ ఫామ్ 1లో మల్టీ లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణ పనులను పరిశీలించారు. చాలా తక్కువ సమయం లో వేగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు జరుగుతున్నాయన్నారు. ఎయిర్ పోర్ట్ తరహాలో కొత్త స్టేషన్ రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేస్తున్నారని తెలిపారు.

## అందుకే నేను ఎన్నికల్లో ఓడిపోయా



తన ఓటమి గురించి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఏడు సార్లు గెలిచానని, ఇంకా అవసరమా అని ప్రజలు ఓట్లు వేయలేదని చెప్పారు. అంతేగాక కొంతమంది ఏడుపు కూడా తన ఓటమికి కారణమన్నారు. ఎన్టీ రామారావు లాంటి గొప్పనేతలను కూడా ఓటర్లు ఓడగొట్టారని చెప్పారు. జనగామ జిల్లా పసరమడ్లలోని ఉషోదయ కన్వెన్షన్ హాలులో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటరీ ఎన్నికల సన్నాక సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను నమ్మి ప్రజలు మోస పోయారని చెప్పుకొచ్చారు. తప్పుడు కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ కి ఎవరూ భయపడొద్దని ఎర్రబెల్లి అన్నారు. ఏడాది ఓపిక పడితే కాంగ్రెస్ పార్టీ అంతర్గత తగాదాల్లో మునిగిపోతుందని చెప్పారు. కృష్ణా జలాల వివాదం మొదలయిందని అన్నారు. ఇక గోదావరి జలాల వివాదం కూడ వస్తుందని చెప్పారు. ప్రభుత్వం లేదని కార్యకర్తలు ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు. కార్యకర్తలకు తమ అండదండలు ఉంటాయని చెప్పారు. కమీటీలలో కొన్ని లోపాలున్నాయని, వాటిపై సమీక్ష జరిపి, కొత్త కమీటీలు వేస్తామని తెలిపారు.




సినీ నటుడు, మాజీ మంత్రి బాబూ మోహన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి ఆయన రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పెద్దల వైఖరి తీవ్ర అభ్యంతకరంగా ఉందని, పొమ్మనకుండా పొగపెడుతున్నారంటూ బాబూమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీకోసం చాలా కష్టపడ్డాను, తెలంగాణ రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఎన్నికల్లో తిరిగి ప్రచారం చేశా. ఏ, బీ, సీ, డీ సెక్షన్లుగా నాయకులను విభజించి అత్యంత అవమానకరంగా నన్ను డి కేటగిరిలో పెట్టారంటూ బాబూ మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను అవమానించడానికే రాష్ట్ర బీజేపీ పెద్దలు నిర్ణయించుకున్నారని అర్థమైందని అన్నారు. ఎప్పటికైనా వరంగల్ ప్రజలకు ఎంపీగా సేవలదించాలని నేను నిర్ణయించుకున్నానని చెప్పారు.

అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి నన్ను దూరం పెడుతూ, కనీసం నా ఫోన్ కూడా ఎత్తకుండా బీజేపీలోని కొందరు నాయకులు నన్ను ఇబ్బంది పెడుతున్నారు. అందుకే బీజేపీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నానని బాబూ మోహన్ అన్నారు. ఇదిలాఉంటే బాబూ మోహన్ ఆందోల్ నియోజకవర్గం నుంచి 2018, 2023లో బీజేపీ తరపున ఎమ్మెల్యేగా పోటీచేశారు. గత ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితమయ్యారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు బాబు మోహన్ ప్రయత్నాలు చేస్తున్నారు. వరంగల్ టికెట్ బాబూ మోహన్ కు ఇచ్చేందుకు కమలనాథులు నిరాకరించినట్లు తెలిసింది. దీంతో బాబూ మోహన్ బీజేపీకి రాజీనామా చేశారు.